

# రమణ భాస్కర

ఆధ్యాత్మిక పక్షపత్రిక 20-2-2001 (5)



## శ్రీ రమణ క్షేత్రం - జిన్నూరు

పశ్చిమ గోదావరి జిల్లా - ఆంధ్రప్రదేశ్. పిన్ : 534 265

## సద్గురు శ్రీనాన్న గారి అనుగ్రహ భాషణములు

| | |
|---|---|
| 21-02-2001<br>బుధవారం | చించినాడ (మహా శివరాత్రి) |
| 25-02-2001<br>ఆదివారం | సామర్లకోట<br>టి.టి.డి కళ్యాణ మండపం, రైల్వే స్టేషన్ ఎదురుగా |
| 28-02-2001<br>బుధవారం | గోడిపాలెం (అమలాపురం దగ్గర) |
| 04-03-2001<br>ఆదివారం | నరసాపురం, పార్కు రోడ్డు చెట్లు వద్ద<br>చిల్డ్రన్ స్పెషలిస్ట్ రాజుగారి హాస్పటల్ వద్ద |
| 05-03-2001<br>సోమవారం | గుమ్మలూరు<br>సాయిబాబా ఆలయం |
| 07-03-2001<br>బుధవారం | ఆత్రేయపురం<br>(వయా) రావులపాలెం, తూ॥గో॥ జిల్లా |
| 08-03-2001<br>గురువారం | చించినాడ - గీతా మందిరం |
| 09 నుండి 15-03-2001 | అరుణాచలం క్యాంప్ |
| 30-03-2001<br>శుక్రవారం | జిన్నూరు - శ్రీ రమణ క్షేత్రం |

## పాలకొల్లులో శ్రీ దత్తసాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ

పాలకొల్లు శంభన్న అగ్రహారంలో ది. 12-02-2001 సోమవారం వేదపండితుల దివ్య వేద ప్రవచనాలతో మంగళవాయిద్యాలతో వారణాసి సత్యనారాయణ దంపతులచే విఘ్నేశ్వర, శ్రీదత్తాత్రేయ స్వామి వార్లతోసహా శ్రీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ ఎంతో వైభవంగా జరిగింది.

శ్రీమతి పెన్మెత్స సూర్య పద్మావతి సాయిబాబా విగ్రహాన్ని, దత్తాత్రేయ విగ్రహాన్ని ఎస్.ఎస్.వి. విశ్వనాధ స్వామీజీ, గణపతి విగ్రహాన్ని బుద్దరాజు వెంకటేశ్వరరాజు తయారుచేయించి ఈ ఆలయానికి ఇచ్చారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాకార్యక్రమం ద్రాక్షారామ భీమేశ్వరస్వామి దేవస్థానం ఆగమనశాస్త్ర పండితుడు దేవులపల్లి రామశాస్త్రి, దేవులపల్లి కృష్ణమూర్తి, దేవరకొండ వేంకట సుబ్రహ్మణ్యంగారి పర్యవేక్షణలో సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఆలయ కమిటీ కోశాధికారి సోమంచి సత్యనారాయణ మూర్తి, ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ, సద్గురు శ్రీ నాన్నగారు, మున్సిపల్ చైర్మన్ శిడగం పాపారావు, జడ్.పి. వైస్ చైర్మన్ అంగర రామమోహన్, కలగ శంభుప్రసాద్, పట్టణ ప్రముఖులు, వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఓం నమోభగవతే శ్రీరమణాయ



# రమణ భాస్కర



సంపుటి : 6 సంచిక : 5 పుష్పం : 14-16 20-2-2001

**RAMANA BHASKARA**
**TELUGU SPIRITUAL FORTNIGHT MAGAZINE**
PAGES : 16

VOL: 6 ISSUE: 5

EDITOR
**P. S. RAMA RAJU**

EDITING
**P.H.V. SATYAVATHI (HYMA)**

**SUBSCRIPTION**
YEARLY : **Rs. 140/-**
Each Copy : **Rs. 10/-**

ADDRESS
**RAMANA BHASKARA**
SRI RAMANAKSHETRAM
JINNURU - 534 265
W.G.Dt., A.P.

**PUBLISHER**
P.S.RAMARAJU
LAKSHMI MODERN RICE MILL
ULLAMPARRU - PALAKOL
☎ 08814 - 24589, 24689

**PRINTER**
SHRIRAM GRAPHICS
BANK STREET - PALAKOL
☎ 08814 - 22438, 24278

## అష్టావక్రుడు - జనకుడు

అది జనక మహారాజు కొలువు. అచ్చట వేదాంత గోష్ఠి జరుగుతున్నది. జనక మహారాజు అడిగిన ఒక ప్రశ్నకు పండితులెవరూ సమాధానం చెప్పలేక తికమక పడుతున్నారు. అష్టావక్రుని తండ్రికూడా ఆ గోష్ఠిలో ఉన్నాడు. తన తండ్రిని ఇంటికి ఒక పనిమీద తీసుకొని వెళ్ళుటకు అష్టావక్రుడు జనకుని కొలువులోనికి వెళ్ళినాడు. జనక మహారాజు ప్రశ్నను తెలుసుకొని తాను దానికి జవాబు చెప్పగలనని అన్నాడు. అష్టావక్రుడు అలా అనగానే పండితులంతా అతనివంక చూచి, నీవాలకానికి అదొక్కటే తక్కువయిందని బిగ్గరగా నవ్వారు. అప్పడు అష్టావక్రుడు అతి బిగ్గరగా నవ్వాడు. అందరూ బిత్తరపోయి చూస్తున్నారు. జనకుడు అష్టావక్రుని వంకచూసి మీరు ఎవరిని ఉద్దేశించి బిగ్గరగా నవ్వారు అని అడిగారు. అపుడు అష్టావక్రుడు ఇలా సమాధానం ఇచ్చాడు. మహారాజా, మీ కొలువులో ఉన్నవారికి పాండిత్యం మాత్రమే ఉంది, దేహబుద్ధి ఎక్కువగా ఉన్నమూలాన అష్టవంకరలుగా ఉన్న నా దేహాన్ని చూచి, అది నా స్వరూపము అనుకొంటున్నారు. వారి పరిస్థితికి జాలిపడి నవ్వాను అన్నారు. అయితే గోష్ఠిలో సమస్యకు సమాధానం చెప్పగలరా అని జనకుడు అష్టావక్రుని అడిగారు. సమాధానం చెప్పటమే కాదు, మీ స్వరూపాన్ని మీ ఎఱుకలో ఉండేలా చేయగలను అన్నారు. మరి నేను మహారాజును కదా, నాకు అనేక వ్యవహారాలు చూసే బాధ్యత ఉన్నది, అందువల్ల మీరు నాకు గుర్రం మీద నేనుకాలు మోపి ఎక్కేలోగా నాకు ఆత్మజ్ఞానం కలిగించాలి అని అన్నారు. అష్టావక్రుడు అట్లే కానివ్వండి అన్నారు. జనకుడు గుర్రం మీద కాలువేసిన ఉదుటనే స్థాణువులా ఉండిపోయి, సమాధిస్థితిని పొందాడు. తిరిగి శరీర స్పృహ వచ్చిన తరువాత ఆత్మ వస్తువు గుఱించి వినయ, వైరాగ్యములనే సంపదలున్న జనకునికి వివరముగా బోధించినారు. అట్టిది అష్టావక్రుని వైభవము. ఆయున జనకునికి ఆత్మవస్తువు గురించి చేసిన జ్ఞానబోధే అష్టావక్ర గీత.

### ఈ సంచికలో............

### సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహ భాషణములు

10-11-2000 ఉండి ........ 2
29-01-2001 నరసాపురం ........ 10
05-02-2001 చించినాడ ........ 14